# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.20.12.2025.**

**ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం వారు ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఈ రోజు ది.**19.12.2025** వ తేదీన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం సిబ్బంది పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సెమి క్రిస్మన్ సెలబ్రేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు పాల్గొనారు.

ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ.... పోలీసు మరియు పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బందికి ముందుగా రాబోయే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు, పండుగల ఆదర్శాలు, సిద్ధాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా మరియు ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అనంతరం సెమి క్రిస్మన్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారితోపాటు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, ఈస్ట్ డి.సి.పి. శ్రీ కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్.గారు, శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్. గారు, శ్రీమతి కృష్ణ ప్రసన్న ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఏ.ఓ. శ్రీమతి సునితా గారు, ఏ.ఆర్.ఏ.డి.సి.పి. శ్రీ కోటేశ్వర రావు గారు, ఏ.సి.పి.లు మరియు పరిపాలనా విభాగ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

*** * ***